


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

సోమవారం 15 డిసెంబర్ 2025

పేజీలు - 08


# ఆరటి రైతుల ఆక్రందన



**ధరల్లేక నిండా మునుగుతున్న అన్నదాతలు**

**మార్కెట్‌లో మధ్యవర్తుల దోపిడీతో భారీగా నష్టాలు**

**ప్రభుత్వం ఆదుకోవాలని ఎదురుచూపులు**

**లింగాల మేజర్‌న్యూస్:-** లింగాల మండలంలోని అరటి రైతుల గాధ పట్టించుకునే నాధుడు లేడా అని రైతుల మాట అరటి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుబీ మార్కెట్‌లో ధరలు పడిపోవడం, మధ్యవర్తుల దోపిడీ, ప్రభుత్వ మద్దతు లేకపోవడం వంటి కారణాలతో రైతులు పంటను పారబోయడం, నాశనం చేసుకోవడం జరుగుతోంది, అయితే ప్రభుత్వం జోక్యం చేసుకుని మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతుల కష్టాలు వేరేలా చూడాలని రైతులు విన్నపిస్తున్నారు. **సమస్యకు కారణాలు:** అధిక దిగుబడి – తక్కువ డిమాండ్: భారీగా పంట పండటం, కొనుగోలుదారులు లేకపోవడం వల్ల ధరలు పడిపోతున్నాయి. **మధ్యవర్తుల దోపిడీ:** నాణ్యమైన పంట పండిస్తున్నా, మధ్యవర్తులు ధరలను నిర్ణయించి, చెల్లింపుల్లో జాప్యం చేయడం. **ప్రభుత్వ మద్దతు లేకపోవడం:** కేంద్ర ప్రభుత్వం అరటికి మద్దతు ధర ప్రకటించకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం బీమా, సబ్సిడీ వంటి హామీలను నెరవేర్చకపోవడం. **ప్రస్తుత పరిస్థితులు:** కడప వంటి జిల్లాల్లో పులివెందుల అంటే అరటి కి పెట్టింది పేరు అరటి టన్ను ధర రూ. 28 వేల నుంచి రూ. 3000కి పడిపోవడం, హోల్‌సేల్‌లో కిలో రూ. 3కి చేరడం వంటి దుస్థితి నెలకొంది. రైతులు తమ శ్రమ, పెట్టుబడి వృథా అవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు, రేటు లేక గిట్టుబాటు లేక ముక్కాల పర్సెంట్ ధర లేక దళారులు రాక మాగిపోవడం పంటను నేలకు కొట్టి వేస్తున్నారు. కొందరైతే తోటలపై అరటిపంట అడిగే వారు లేక గొర్రెలకు మేకలకు వదిలేస్తున్నారు. ..మిగతా 2వ పేజీలో

# పుష్ప రథోత్సవం పై ఈశ్వరి దేవి అమ్మవారి విహారం

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ఈశ్వరి దేవి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు అమ్మవారు పుష్ప రథోత్సవం పై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో కార్యక్రమాలు మొదలయ్యాయి. రాత్రికి కోలాటాలు సాంస్కృతి కార్యక్రమాలు ఊరేగింపులు నిర్వహించనున్నారు



# స్థానిక సంస్థల్లో టిడిపి జెండా ఎగరవేస్తాం

**టిడిపి ఇంఛార్జీ బిటెక్ రవి - వైసిపిని వీడి టిడిపిలోకి పలు కుటుంబాలు**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండాను ఎగరవేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)అన్నారు. ఆదివారం మండలంలోని అమ్మగారిపల్లి గ్రామంలో వైఎస్ఆర్సీపి నుంచి టిడిపిలోకి పలు కుటుంబాలు చేరాయి. వీరికి కండువా కప్పి పార్టీలోకి బిటెక్ రవి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ద్వారా రాష్ట్రాభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధి పురోగతి సాధిస్తోందని, గడిచిన 18 నెలల కూటమి పాలనలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నట్లు తెలిపారు. ..మిగతా 2వ పేజీలో

# ఈ నెల 16 న జిల్లా స్థాయి ఖో-ఖో ఎంపికలు

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఖోఖో సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ (మంగళవారం) ఉదయం 9 గంటలకు జిల్లాస్థాయి జూనియర్స్ అండ్ సీనియర్స్ విభాగాల ఖోఖో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కే. రామ సుబ్బారెడ్డి, కార్యదర్శి జై నరేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు చింతకొమ్మదిన్నె మండలం కృష్ణాపురం గ్రామంలోని నారాయణ రెసిడెన్షియల్ పాఠశాల మైదానంలో జరుగుతాయని పేర్కొన్నారు. జూనియర్స్ విభాగంలో 01-01-2008 తర్వాత జన్మించి, 18 సంవత్సరాల లోపు వయసు గల క్రీడాకారులు అర్హులని తెలిపారు. అలాగే సీనియర్స్ విభాగంలో 18 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులు పాల్గొనవచ్చని వెల్లడించారు. జిల్లా జూనియర్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 19, 20, 21 తేదీల్లో (19-12-2025 నుంచి 21-12-2025 వరకు) ప్రకాశం జిల్లా జే. పంగులూరులో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా, జిల్లా సీనియర్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 24 నుంచి 26, 2025 వరకు కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు. అర్హత గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఖోఖో సంఘం నాయకులు కోరారు.




జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలలో ఒకటైన పుష్పగిరి సమీపంలోని ఆదినిమ్మాయపల్లె ఆనకట్టకు జలకళ సంతరించుకుంది. ఇటీవల కురిసిన వర్షాలక కారణంగా ఆనకట్టకు నీటి విస్తృతంగా చేస్తూ పర్యాటకులను కనువిందు చేస్తోంది. ఆదివారం సెలవురోజు కావడంతో కడప, చెన్నూరు, ఖాజీపేట, వల్లూరు, కమలాపురం తదిరత ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ఆదినిమ్మాయపల్లె ఆనకట్టకు చేరుకుని సందడి చేశారు. నీటి ఉధృతి అధికంగా ఉండటంతో పర్యాటకులు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు.

**– వల్లూరు, మేజర్‌న్యూస్**

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ప్రముఖ న్యాయవాది

**దాదాపుగా 75 లక్షలు కొల్లగొట్టిన సైబర్ నేరగాళ్లు**



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణానికి చెందిన ఒక ప్రముఖ న్యాయవాది సైబర్ నేరగాల ఉచ్చులో పడినట్టు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నది . వివరాల్లోకి వెళితే బద్వేల్ పట్టణానికి చెందిన అందరికీ సుపరిచితుడు ప్రముఖ సీనియర్ న్యాయవాది సైబర్ నేరగాళ్లు ఆయనకు ఫోన్ చేసి బెదిరించి దాదాపుగా 75 లక్షల రూపాయలు దండుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. సైబర్ నేరగాల ప్రముఖ న్యాయవాది వద్ద డబ్బులు కొల్లగొట్టినారంటు బద్వేల్ పట్టణంలో దావనం లాగా వ్యాపించి చర్చనీయశంగా మారింది .ఒకపక్క పోలీస్ ఉన్నతాధికారులు సైబర్ నేరగాల ఉచ్చులో పడరాదని అలాంటి సైబర్ నేరగాలనించి మీకు ఏమైనా ఫోన్ కాల్స్ వస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ సంప్రదించాలని పలు సాంస్కృత కార్యక్రమాల ద్వారా అదేవిధంగా పత్రిక మాధ్యమముల ద్వారా పదేపదే తెలుపుతున్నప్పటికీ ఎక్కడో ఒకచోట ప్రముఖులే సైబర్ నేరగాల ఉచ్చులో పడడం చర్చకు తా విస్తోంది . న్యాయవాది సైబర్ నేరగాల ఉచ్చులో పడినట్లు వివరాలు తెలియ రావలసి ఉన్నది ఇప్పటికైనా సైబర్ నేరగాల ఉచ్చు లో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఆరటి రైతుల ఆక్రనందన

(మొదటి పేజీ తరువాయి)



అదే దళారులు రైతు వద్ద తీసుకువెల్లి మార్కెట్లో వారికి అమ్మి మార్కెట్ వారు ఏమో డజన్ 40 రూపాయలు మరియు 50 రూపాయలు అమ్ముతున్నారు. రైతుకు మాత్రం గిట్టుబాటు ధర లేదు గాని మధ్యవర్తులు మరియు వ్యాపారస్తులు మాత్రం వారు చెప్పిందే వేదం వారు పెట్టిందే రేటు,రైతు మాత్రం వెలవెలలాడుతున్నారు. ఎక్కడ చూసినా రైతే రాజు అనే బిరుదు మాత్రం రైతుకు మిగిలింది. ఎక్కడ రాజు ప్రస్తుతానికి రైతులు అరటిపంట సెకండ్ క్రాఫ్, మరియు థర్డ్ క్రాపు, ఉన్నాయి. ఈ పంట చేయి జారిపోయినట్టే, కానీ వచ్చే పంట ఫస్ట్ అరటి పంట, ఈ పంట ఫిబ్రవరి నుండి, జూన్ జూలై వరకు, కోతలకు వస్తాయి. ఈ పంట మాత్రం ఇలానే రేటు లేకుంటే ఎంత మంది రైతులు భూములు విడిచి వలస పోయేవారు కొంతమంది అయితే, పురుగుల మందు తాగే వారు ఎంతమందో ఇలా జరగకుండా ప్రభుత్వం మద్దతు ధర కల్పించి అరటి రైతును ఆదుకుని రైతే రాజు అనిపించేలా చేయాలని ఓ రైతు కాదా!అదే దళారులు రైతు వద్ద తీసుకువెల్లి మార్కెట్ వారికి అమ్మి మార్కెట్ వారు ఏమో డజన్ 40 రూపాయలు మరియు 50 రూపాయలు అమ్ముతున్నారు. రైతు మాత్రం వెలవెలలాడుతున్నారు. ఎక్కడ చూసినా రైతే రాజు అనే బిరుదు మాత్రం రైతుకు మిగిలింది. ఎక్కడ రాజు ప్రస్తుతానికి రైతులు అరటిపంట సెకండ్ క్రాఫ్, మరియు థర్డ్ క్రాపు, ఉన్నాయి. ఈ పంట చేయి జారిపోయినట్టే, కానీ వచ్చే పంట ఫస్ట్ అరటి పంట, ఈ పంట ఫిబ్రవరి నుండి, జూన్ జూలై వరకు, కోతలకు వస్తాయి. ఈ పంట మాత్రం ఇలానే రేటు లేకుంటే ఎంత మంది రైతులు భూములు విడిచి వలస పోయేవారు కొంతమంది అయితే, పురుగుల మందు తాగే వారు ఎంతమందో ఇలా జరగకుండా ప్రభుత్వం మద్దతు ధర కల్పించి అరటి రైతును ఆదుకుని రైతే రాజు అనిపించేలా చేయాలని ఓ రైతు కాదా!+

# స్థానిక సంస్థల్లో టిడిపి జెండా ఎగరవేస్తాం

(మొదటి పేజీ తరువాయి)



సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ గా అమలవుతున్నాయని, వీటిని గ్రహించిన అనేక మంది మేధావులు, సామాన్య ప్రజలు టిడిపిలోకి చేరుతున్నట్లు వెల్లడించారు. గడిచిన ఒక నెల రోజుల నుంచి వేంపల్లె మండలం నుంచి పెద్ద ఎత్తున టిడిపిలోకి చేరుతున్నారని, ఇది ఎంతో శుభపరిణామం అన్నారు. అలాగే గత వైకాపా ప్రభుత్వంలో పనులు ప్రారంభమై అసంపూర్తిగా నిలిచిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగిందన్నారు. దీంతో పాటు ఈ ప్రాంతంలో నెలకొన్న ప్రధానమైన సమస్యలను ఏపి సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వేంపల్లె, చక్రాయపేట మండలాలకు తాగు, సాగునీటి సమస్యల లేకుండా శాస్వత పరిష్కారం చేస్తామని, అందుకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో అవసరమని, ముఖ్యంగా పులివెందులతో పాటు వేంపల్లె ప్రాంతంలో కియా సంస్థ తరహాలో ఫ్యాక్టరీ ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఈ ప్రాంతంలో నెలకొన్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చేయనున్నట్లు వెల్లడించారు. టిడిపిలోకి చేరిన వారిలో ప్రముఖ న్యాయవాది అడ్వకేట్ వెన్నపూస ఈశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, సాంబశివారెడ్డి, రవిశంకర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, శివారెడ్డి, విశ్వనాథ్ రెడ్డితో పాటు పలు కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పార్థసారథి రెడ్డి, రఘునాథ్ రెడ్డి, రామమునిరెడ్డి, షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, వీరభద్ర, వేమాకుమార్, డక్కారమేష్, మహమ్మద్, చంద్రఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరు కేసీ కెనాల్ కాలువలో మృతదేహం



మైదుకూరు మేజర్న్యూస్: మైదుకూరు కేసీ కెనాల్ కాలువలో మృతదేహం చాపాడు మండలం నాగాయపల్లె గ్రామం కు చెందిన పిచ్చపాటి వీర ప్రబాకర్ రెడ్డి (38)సం ప్రమాద వశాత్తు మృతి చెందారు. 11.12.2025 వ తేదిన తన ఇంటి నుండి బయటికి వచ్చి తర్వాత తిరిగి ఇంటికి వెళ్ళకుండా ఉండగా ప్రమాదవశాత్తు ప్రొద్దుటూరు రోడ్డులో ఉన్న %ఖ.జ% కెనాల్ లోని నీటిలో పడి చనిపోయి ఉండగా తన భార్య సుభద్ర 14.12.2025 వ తేదిన ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కె.రమణా రెడ్డి తెలియచేశారు..

## శాస్త్రీయ ఆలోచనతో ముందుకు వెళ్లాలి

### ఆర్ ఎస్ యు వర్క్ షాప్‌లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ రెడ్డి




కడప మేజర్న్యూస్ : కడప నగరం స్థానిక భగత్ సింగ్ నగర్ లో రెండు రోజులపాటు జరుగుతున్న రేవల్యూషనరి విద్యార్థి సంఘం (ఆర్ ఎస్ యు) రాష్ట్ర స్థాయి వర్క్ షాపు లో ఆదివారం నాయకత్వాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా వచ్చిన వెడకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగేకొద్ది విద్యార్థులలో మూఢనమ్మకాలు ప్రభావం తగ్గాలి చాలామంది మూఢనమ్మకాలపై అవగాహన లేకపోవడం వల్ల జీవితాలను నాశనం చేసుకుంటున్నారని. తెలిపారు. దేశంలో మత ప్రభావము రోజురోజుకు పెరిగిపోతుందని ఐకమత్యమే మహాబలంగా దేశంలో కులాలు మతాలకు అతీతంగా ఉండే భారత దేశంలో గత కొన్ని సంవత్సరాలుగా మతాల పేరుతో కులాల పేరుతో ఘర్షణల జరుగుతున్నాయని దీన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలని తెలిపారు. చదువుకున్న ప్రతి ఒక్కరు కూడా శాస్త్రీయ ఆలోచనలను అలవర్చుకోవాలని తెలిపారు.. ఆర్ ఎస్ యు జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బలమైన ఆర్ ఎస్ యు నిర్మాణాన్ని శక్తివంతమైన పునాదిని రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్ లో నిర్మిస్తామని తెలిపారు. మండల కమిటీలు ఎన్నిక చేయడంతో పాటు ఆయా విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ రాష్ట్ర వర్క్ షాప్ లో జాతీయ కమిటీ సభ్యులు నవీన్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘురాం రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి శాంతి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిపి బ్రౌన్ కేంద్రంలో 21న కలమళ్ళ తొలి తెలుగు శాసన రిప్లిక ఆవిష్కరణ

### అంతరించిపోతున్న శాసన సంరక్షణకు ముందడుగు - జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో చారిత్రక కార్యక్రమం

కడప మేజర్న్యూస్ : కడప పట్టణం ఎర్రముక్కపల్లిలోని సిపి బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రంలో ఈ నెల 21వ తేదీ ఆదివారం నాడు తొలి తెలుగు కలమళ్ళ శాసన రిప్లిక (ప్రతిరూపం) ను ఆవిష్కరించనున్నట్లు జానమద్ది సాహితీ పీఠం కార్యనిర్వాహకులు జానమద్ది విజయ భాస్కర్ మరియు రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం మీడియాకు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలమళ్ళలో ఉన్న తొలి తెలుగు శాసనం ఒరిజినల్‌గా ఐదు అడుగుల ఆరు అంగుళాల ఎత్తు ఉండగా, ప్రస్తుతం సుమారు నాలుగు అడుగుల భాగమే మిగిలి ఉందని పేర్కొన్నారు, ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ శాసనం క్రమంగా దెబ్బతింటోందని, భవిష్యత్తులో ఇది పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు, ఈ చారిత్రక శాసనాన్ని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో రిప్లికా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమానికి స్వర్ణ భారత్ ట్రస్ట్ నిర్వాహకులు, పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కుమార్తె దీపా వెంకట్ సహకారాన్ని అందిస్తున్నారని వెల్లడించారు, ఈ రిప్లికాను చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు, ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి





శ్రీధర్, జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, శ్రీ యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ తదితర ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు, సాహిత్యకారులు, రచయితలు, చరిత్రకారులు, కవులు మరియు పురప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు, సిపి బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రంలో 21న ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్న కలమళ్ళ శాసన రిప్లిక ప్రస్తుతం కలమళ్ళలో ఉన్న ఒరిజినల్ శాసనం ఈ శాసన రిప్లికాను దీపా వెంకట్ ఆవిష్కరిస్తారు అని తెలిపారు..

## పార్టీ కోసం కష్ట పడిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటా.. జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి

**వేముల మేజర్న్యూస్:** పార్టీ కోసం కష్ట పడిన ప్రతి ఒక్కరికి అండగా ఉన్నా ....అండగా ఉంటా అని వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి అన్నారు.రాబోయే కాలంలో వేముల మండల ప్రజలకు, భూమయ్యగారిపల్లి ప్రజలకు మరింత సేవ చేస్తా అని,గ్రామాన్ని మండలాన్ని రాబోయే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చొరవతో అభివృద్ధి చేస్తా అని జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం వేముల మండలం లోని స్థానిక మీదపెంట్ల గ్రామపంచాయతీ కి సంబంధించి వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటు భూమయ్యగారిపల్లి లోని స్థానిక కళ్యాణ మండపం నందు వైకాపా మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి ఆద్వర్యంలో కమిటీల నిర్మాణం చేపట్టారు.భూమయ్యగారిపల్లి, రాచకుంట పల్లి,మీదిపెంట్ల కోట లో గ్రామస్థులతో కలసి రచ్చబండ నిర్వహించి వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తో కమిటీలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలే వైఎస్సార్సీపీ కి పట్టుగొమ్మలు అని,గ్రామ స్థాయి నుంచే వైసిపి పార్టీని మరింత పటిష్టం గా సంస్థాగతంగా బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామకమిటీల నియామక కార్యక్రమం జరుగుతోందన్నారు. పార్టీలో కోవర్టులకు తావు లేదు అని అలాంటి వారిని గుర్తించాలని అన్నారు.పార్టీ కి విధేయులు పార్టీ కోసం కష్ట పడ్డ వారికి కమిటీ లో సముచిత స్థానం కల్పించాలని అన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన, పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో జగనన్న ఉన్నారని భవిష్యత్ లో కమిటీ సభ్యులకు అన్ని విధాలుగా ప్రాధాన్యత ఉంటుందని ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందన్నారు. కమిటీల ద్వారా కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండకడదాం అని,జగన్ అన్న ను మళ్ళీ ముఖ్యమంత్రి నీ చేద్దాం అని





అన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వచ్చేది మన ప్రభుత్వమేనని జగనన్న 2.0 ద్వారా ప్రతి కార్యకర్తకు న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటారు అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి వైసిపి పార్టీని గెలిపించాలని కోరారు. గ్రామ కమిటీల కోసం భూమయ్యగారిపల్లి ప్రజలు మహిళలు వృద్ధులు యువకులు పెద్ద ఎత్తున ఇంతలా పాల్గొనడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శుభసూచికంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భూమయ్య గారి పల్లి,రాచకుంటపల్లి, మేధిపేంట్ల కోట ప్రజలు నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.ఐటీ విభాగం సుభాష్ రెడ్డి,సోషల్ మీడియా సోహైల్,మదన మోహన్ రెడ్డి,కడప జిల్లా యువజన విభాగం కార్యవర్గ సభ్యులు చల్లా సునీల్ కుమార్, నాయకులు కార్యకర్తలు అభిమానులు కొత్తగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఉన్నారు.

## శబరిమలకు అయ్యప్ప భక్తుల పాదయాత్ర



పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ ద్వారకా నగర కాలనీకి చెందిన పుల్లిర్పు అర్జున్ యాదవ్ అయ్యప్ప మాల ధరించి ఆ మణికంఠుని దర్శనానికి పాదయాత్ర గా బయలుదేరుతున్న సందర్భంగా గురుస్వాములు ఆయనను సాగనంపటం విశేషం... ఈ సందర్భంగా పాదయాత్రకు వెళ్తున్న అయ్యప్ప స్వామి మాట్లాడుతూ గతంలో ద్విచక్ర వాహనంపై (సైకిల్)) శబరిమల యాత్రకు వెళ్ళటం జరిగిందని, ఇప్పుడు పాదయాత్రగా వెళుతున్నానని అక్కడికి చేరుకోవడానికి నెల రోజులు పడుతుందని చెప్పారు... ఈ సందర్భంగా ఆయనకు అయ్యప్ప స్వాములు ఘనంగా వీడ్కోలు పలికారు.

## పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది

### - టిడిపి ఇంఛార్జీ బిటెక్ రవి

వేంపల్లె మేజర్‌న్యూస్: టిడిపికీ చెందిన ప్రతి కుటుంబ సభ్యునికి పార్టీ అండగా ఉంటుందని నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి అన్నారు. ఆదివారం మండలంలోని అమ్మగారిపల్లిలో టిడిపి సీనియర్ నాయకుడు నాగిరెడ్డి మృతిపై కుటుంబ సభ్యులను బిటెక్ రవి పరామర్శించారు. ఏ సమయంలోనైనా అండగా ఉంటామని, ఏ సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని ఆ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## సినిమాల్లో విలన్ పాత్రకు రెడ్డి పేరు పెడితే సహించం



పులివెందుల మేజర్‌న్యూస్ : రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తెలుగు సినిమా పరిశ్రమలో కొన్ని సినిమాల్లో విలన్ లేదా నెగిటివ్ పాత్రలకు పదే పదే రెడ్డి అనే కులపేరును జోడిస్తూ చూపించడం పట్ల రెడ్డి కులానికి చెందిన ప్రజలు తీవ్ర ఆవేదనతో ఉన్నారని తెలిపారు. తాజా ఉదాహరణగా అఖండ 2 సినిమాలో విలన్ పాత్రకు “మద్దిరెడ్డి” అనే పేరు పెట్టడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సినిమా అనేది వినోదంతో పాటు సమాజంపై ప్రభావం చూపే శక్తివంతమైన మాధ్యమమని, కథ అవసరం పేరుతో ఒక వ్యక్తి చేసే దుర్మార్గాన్ని అతని కులంతో ముడిపెట్టడం సరికాదని అన్నారు. విలన్ అనేది వ్యక్తి స్వభావం వల్ల ఏర్పడే పాత్రే తప్ప, అది రెడ్డి కులానికి ప్రతినిధ్యం వహించదని స్పష్టం చేశారు. చాలా సినిమాల్లో హీరో పాత్రలకు కులపేర్లు ఉండవు. కానీ విలన్ పాత్రలకు మాత్రం రెడ్డి అనే పేరు పెట్టడం ఒక రొటీన్‌గా మారిందన్న భావన కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇది కావాలనే చేసినా, తెలియక చేసినా, దాని ప్రభావం మాత్రం రెడ్డి కులాన్ని సమాజంలో నెగిటివ్‌గా చూపించడమే అవుతుందని హెచ్చరించారు. రెడ్డి కులం అంటే గుండాయితనం మాత్రమే కాదని, రైతులు, సైనికులు, విద్యావేత్తలు, సమాజ సేవకులు, దేశానికి త్యాగం చేసిన అనేక మంది రెడ్లు ఈ సమాజంలో ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి కులాన్ని పదే పదే విలన్ పాత్రలతో ముడిపెట్టడం వినోదం కాదని, అది మేధో బాధ్యతలేమికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇకపై కూడా సినిమాల్లో రెడ్డి కులాన్ని విలన్‌గా చూపిస్తే, రెడ్డి సమాజం మౌనంగా సహించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. విలన్ పాత్రలకు రెడ్డి అనే కులపేరును ఉపయోగించడం కొనసాగితే, చట్టబద్ధమైన మార్గాల్లో, ప్రజాస్వామ్యబద్ధంగా గట్టి స్పందన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఇది ఏ ఇతర కులంపై ద్వేషంతో చేసిన ప్రకటన కాదని, అన్ని కులాలను గౌరవిస్తూనే రెడ్డి కుల గౌరవాన్ని కాపాడుకోవాలనే న్యాయమైన అభ్యంతరం మాత్రమే అని ఆయన తెలిపారు. సినిమా విలన్ వ్యక్తి స్వభావం వల్ల రావాలి. కులం వల్ల కాదు. రచయితలు, దర్శకులు, నిర్మాతలు ఇకనైనా ఈ ధోరణిని వెంటనే ఆపి, బాధ్యతాయుతమైన రచన వైపు అడుగులు వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాస్టర్లకు గౌరవ వేతనం విడుదల చేయాలని డిమాండ్




కడప టౌన్, మేజర్‌న్యూస్: నగరం 48వ డివిజన్, కృపా కాలనీలోని చర్చిలో ఆదివారం ప్రముఖ దైవజనులతో కలిసి స్థానిక న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్ క్రైస్తవ సమాజానికి అత్యంత కీలకమైన సందేశాన్ని అందించారు. దైవజనులు బి.థామస్, మాణిక్యం, దేవదానం, రవిబాబు, రమేష్ బాబు, పి.రవితేజ, జయరాజు హాజరు కాగా పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో క్రైస్తవులు తమ హక్కుల సాధనకై తప్పనిసరిగా ఐక్యతతో మెలగాలని పిలుపునిచ్చారు. విభేదాలను పక్కన పెట్టి సంఘాల మధ్య ఐక్యత ఏర్పడినప్పుడే ప్రభుత్వం దృష్టికి మన సమస్యలను బలంగా తీసుకెళ్లగలమని ఆయన ఉద్ఘాటించారు. ప్రస్తుతం క్రైస్తవ పాస్టర్లకు అందవలసిన గౌరవ వేతనం, క్రిస్టియన్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, అర్హులైన పాస్టర్లకు ఇంకా నూతనంగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. అదే విధంగా క్రిస్మస్ సంబరాల నిర్వహణ గురించి వివరిస్తూ.. క్రిస్మస్ అనేది కేవలం ఒక మతానికి సంబంధించిన పండుగ కాదని అది మానవాళికి ప్రేమ, శాంతి సందేశాన్ని అందించే గొప్ప పండుగ అని అందుకే.. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని కులమతాలకు అతీతంగా అందరినీ ఆహ్వానించాలని ముఖ్యంగా పోలీసు యంత్రాంగాన్ని, ప్రభుత్వ అధికారులను, మరియు అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులను తప్పకుండా భాగస్వాములను చేసి ఆధ్యాత్మిక బోధనలతో పాటు సమాజ సేవలు విస్తృతంగా చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో దైవజనులు బి.థామస్, మాణిక్యం, దేవదానం, రవిబాబు, రమేష్ బాబు, పి.రవితేజ, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలే పార్టీ పట్టుకొమ్మలు

### - గ్రామ కమిటీలతో నూతనోత్సాహం




వేంపల్లె మేజర్‌న్యూస్: గ్రామ కమిటీలే పార్టీకి పట్టుకొమ్మలని జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి లు అన్నారు. ఆదివారం స్థానిక 6వ ఎంపిటిసి పరిధిలోని గురుగువీధి, ఎంపిటిసి పద్మా జయలక్ష్మీ, రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా విభాగాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. అనంతరం జడ్పీటీసీ, కన్వీనర్ లు మాట్లాడుతూ గ్రామ కమిటీల ద్వారా నియామకమైన పదవుల పట్ల అంకిత భావం కలిగి బాధ్యతగా పని చేయాలన్నారు. దీంతో పాటు ప్రజల్లోకి పార్టీ క్రియాశీలక విధి విధానాలు తదితర అంశాలపై పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2029లో ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, యువ నాయకుడు రోహన్ నాగిరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, మైనారిటీ కన్వీనర్ షేక్షావలి, ఎంపిటిసి కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, హబిబుల్లా, నాయకులు చలపతి, ప్రవీణ్, సంపత్, గంగారావు, కిరణ్, చంద్రశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బాబాఫకృద్దీన్, అచ్చుకట్ల ఖాదర్, సిలార్ బీ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో ఆర్ గురురాజ అనే వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, సభ్యులు అశోక్, దస్తగిరి, కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె, కంటి, డెంటల్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రాజీవ్ సర్కిల్ లోని ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో కార్యాలయంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ నాన్ - గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తాలుక్ యూనిట్, ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె, కంటి, డెంటల్ వైద్య శిబిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ఉద్యోగులకు ఈ ఆరోగ్య శిభిరం ఎంతో ప్రయోజనకరమని వివరించారు. ఎన్జీవో అసోసియేషన్ వారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. అనంతరం కార్యక్రమములో పాల్గొన్న ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు తాలూకా లో నూతన అధ్యక్షుడు రామ సుబ్బయ్య, కార్యదర్శి ప్రమీల ఆధ్వర్యంలో ఉద్యోగులు, ప్రజలకు కిమ్స్ ఆధ్వర్యంలో ఎన్జీవో హెూంలో నిర్వహించారని, గుండె, కంటి, డెంటల్ కు సంబంధించిన ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం ఆనందకరమన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, కార్యదర్శి డి. వి. రమణఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాగానే గత 6 సంవత్సరాల బెనిఫిట్స్ అన్నీ సామరస్యంగా మాట్లాడి తెప్పించారని, జీఓలో రిటైర్మెంట్ బెనిఫిట్స్, తదితర అంశాలు సవరించారని వివరించారు. ప్రొద్దుటూరు తాలూకా ఎన్జీవో అధ్యక్షుడు రామ సుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పక్షాన మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని, గత నెల 13న నూతన కమిటీ ఏర్పాటైందని, తమపై నమ్మకంతో అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి శిబిరానికి రావడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఏపీ ఎన్జీవో ప్రెసిడెంట్ శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ్, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా జాయింట్ సెక్రటరీ పద్మనాభయ్య, తాలూక అధ్యక్షులు రామసుబ్బయ్య యాదవ్, సెక్రటరీ ప్రమీల, కార్యకర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రేపు సిఎస్ఐ గ్రౌండ్‌లో కల్వరి టెంపుల్ ప్రత్యేక ప్రార్ధనలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 16 తేదీన మంగళవారం సాయంత్రం 6:00 నుండి కల్వరి టెంపుల్ గ్రాండ్ క్రిస్మస్ సెలెబ్రేషన్స్ కడప సిఎస్ఐ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేస్తున్నారు.ఈ మీటింగ్ కు దైవ జనులు డా పి. సతీషకుమార్ రాబోతున్నారు, అలాగే స్పెషల్ గా ఈ క్రిస్మస్ సెలెబ్రేషన్స్ లో చక్కటి కొరియోగ్రఫీ, క్రిస్మస్ నాటిక, క్రిస్మస్ సందేశం వ్యక్తిగతంగా దైవజనుల అందరి కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేయబోతున్నారు. కాబట్టి తప్పక మీరంతా కుటుంబంతో పాలు పంచుకోవాలని ప్రేమతో ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.తమ బంధువులను, స్నేహితులను కూడా ఈ క్రిస్మస్ మీటింగ్ కు హాజరు కావాలని ప్రేమతో ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రిస్మస్ సెలబ్రేషన్ లో పాల్గొని బహుదీవెన, ఆశీర్వాదంగా, దేవుని నామానికి మహిమకరంగా జరగాలని తప్పక మీరంతా ప్రార్ధన చేయవలసిందిగా కోరారు. మరిన్ని వివరాల కోసం కల్వరి టెంపుల్ కడప సెల్ నెంబర్: 8008100299 కు ఫోన్ చేయాలని వారు కోరారు

# చట్ట సభలలో బిసిలకు 34 శాతం రెజర్వేషన్ కల్పించాలి

## సుబ్బరాయుడు,నరసింహాలకు ఘన సన్మానం





**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** స్థానిక కడప జిల్లా బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశం నందు బిసిలు ఎదురుకుంటున్న సమస్యల పై ఆదివారం చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల లోను చట్ట సభలలోను బిసిలకు 34 శాతం రెజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు కొత్తగా ప్రభుత్వంచే రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ గా నియమితులైన చిట్టిబోయిన సుబ్బారాయుడు,నగర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎంపిక చేయబడిన చిత్తారి నరసింహ లను ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సంధర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ బిసి ల అభివృద్ధి కి తమ వంతు సహకారం అందచేస్తామని తెలిపారు.కడప నగర కమిటీ అధ్యక్షులు గా గొడుగు హరికుమార్,ప్రధాన కార్యదర్శి గా మేకల సురేంద్రలను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తాల లింగ మూర్తి, గౌరవ అధ్యక్షులు పత్తూరు గురుస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు, జిల్లా కార్యదర్శి ములకాని త్రివిక్రమ్, ఉపాధ్యక్షులు చేలో రవి, డాక్టర్ శ్రీనివాసులు, సుబ్బరాయుడు, కళ్యా సుధాకర్, కోశాధికారి సాదుశెట్టి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, సూర్యుడు, బాల సురేష్, తానేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మంచానికి పరిమితమైన మురళిని పరామర్శించిన పట్టణ ఇన్చార్జి పాపినేని రాంబాబు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితమైన దువ్వూరు గ్రామానికి చెందిన మునుగోలు మురళిని పరామర్శించిన దువ్వూరుటౌన్ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పాపినేని రాంబాబు. ఆదివారం మురళి ఇంటికి వద్దకు వెళ్లి సమస్యను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి ఆయన ఆదేశాల మేరకు అతనికి సీఎంఆర్ఎఫ్ మరియు ఇన్సూరెన్స్ మరియు ప్రభుత్వ పింఛను ఇప్పిస్తామని రాంబాబు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం : బీటెక్ రవి





**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి సింహాద్రిపురం లోని తన నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహించారు నియోజకవర్గం నుంచి పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను ఓపికగా విన్నారు ప్రజల ఇబ్బందులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని బీటెక్ రవి తెలిపారు.

# కొరవడిన నిఘా.... పెట్రేగుతున్న ఆకతాయిలు

## పట్టించుకోని పోలీసు యంత్రాంగం

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో పోలీసు నిఘా కొరవడింది. పెట్రోలింగ్ నిర్వహణ, నైట్ బిట్లు అంతంత మాత్రమే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్న గత వైకాపా పాలన విచ్చలవిడి వాసనలు పోలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పట్లో పోలీసులు.. వైకాపా నాయకులకు దాసోహం అనడంతో గంజాయి, మాదకద్రవ్యాలు ఏరులై పారాయి. కొందరు యువకులు నాయకులు అనుచరులుగా మారి అడ్డదిడ్డంగా వ్యవహరించారు. మద్యం, గంజాయికి అలవాటుపడ్డ ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. పోలీసుల నిఘా కొరబడడంతో ఇప్పటికి ఈ ముఠాల ఆగడాలు కొనసాగుతున్నాయి. పలుమార్లు గొడవలు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులకు ఫిర్యాదులు అందుతున్న నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్న ఆరోపణలు వినపడుతున్నాయి. అక్కడక్కడ రోడ్లపై జన్మదిన వేడుకలు నిర్వహించడం మద్యం తాగడం, బాణసంచా కాల్చడం, కేకలు వేయడము సాధారణమైపోయింది. కూతమి ప్రభుత్వం వచ్చాక కొంత తగ్గిన మరికొన్నిచోట్ల ఇదే ధోరణి కొనసాగుతుంది. నగర శివారు ప్రాంతాలలో నగరంలో మరికొన్ని ప్రాంతాలలో గంజాయి బ్యాచ్లు ఆగడాలు కొనసాగుతున్నాయి. రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో ఎన్జీవో ప్లాట్, తిడ్కో అపార్ట్మెంట్, ఆచారి కాలనీ, మరికొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కొన్ని ప్రాంతాలలో పోలీస్ నిఘా ఉండటం లేదు. ఏవైనా ఘటనల జరిగినప్పుడు పోలీసులు వెళ్లి హడావిడి చేసి చేతులు దులిపేసుకుంటున్నారు అన్న వాదనలు వినిపిస్తున్నాయి. కడప నగరంలో కొన్ని ప్రాంతాలలో నైట్ బీట్లు బ్లూకోర్ట్స్ తిరగకపోవడం వల్ల అల్లరిమూకలు వీధుల్లో శబ్దాలు చేస్తూ, ద్విచక్ర వాహనాలలో తిరగడమే గాక భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రోజువారి పోలీస్ బీట్లు నిరంతరం కడప నగరంలో ఉండేలా అధికారులు దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.





# గ్రామస్థాయి కమిటీలు పార్టీకి పట్టుకొమ్మలు

## సచివాలయం 2 పరిధిలో వైకాపా గ్రామ కమిటీ నియామకం

## వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని తుంబాబావివీధిలో సచివాలయం 2 పరిధిలో వైసిపి పార్టీ గ్రామ కమిటీ నియామకం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా వైసిపి రాష్ట్ర వైద్యుల విభాగం సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా ఆర్గనైజింగ్ విభాగం సెక్రటరి రాళ్లపల్లి నరసింహులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగనన్న ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కమిటీలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిబద్ధత, నిజాయితీ కలిగిన వారిని కమిటీలలో ఎన్నుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ప్రత్యేకమైన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని, ప్రస్తుతం ఎన్నుకున్న వారికి గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు నాయకులకు గుర్తింపు లేదని తెలుసుకున్న జగనన్న ఈసారి పార్టీకి కష్టపడి పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వారికి అప్పగించడం జరుగుతుందని, దీనివల్ల వైద్యం మరియు వైద్య విద్యార్థులకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పూర్తిగా కనుమరుగైందని సామాన్యులకు విద్య, వైద్యం అందడం లేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక అప్పులు పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారని, ప్రజలందరూ జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని తెలిపారు.

# కలసపాడు ఎస్ఐ సుభాన్‌కు అభినందనలు





**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ సుభాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి స్థానిక యస్.ఐ. సుబాన్ ను ధన్యవాదములు అభినందనలు తెలియ తెలియజేస్తూ నూతనంగా పరిచయం చేసుకున్నారు,ఈ సందర్భంగా సిపిఐ నాయకులు. చిన్నప్ప. రాయప్ప, అబ్రహం. ఓబులేష్. భాస్కర్ పాల్గొన్నారు. కలసపాడు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు మద్యపానం కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా రాత్రివేళ దొంగతనాలు సంఘటనలు పెరుగుతున్నాయని సిపిఐ నాయకులు ఎస్ఐ దృష్టికి తీసుకువచ్చారు. యువత దురువ్యసనాలకు లోనై జీవితాలు పాడు చేసుకుంటు న్నారన్నారు. అలాగే గ్రామాల్లో బెల్ట్ షాపుల వల్ల మహిళల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమస్యల పైన కఠినమైన చర్యలు తీసుకొని ఎలాంటి మానవ హక్కుల ఉల్లంఘనలు జరగకుండా చూడాలని కోరుతూ ఎస్ సుభాన్ ను సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణ కొరకుభద్రతల పోలీస్ శాఖ మరింత చురుకుగా వివరించాలని వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

**మార్కుల లిస్టు పోయినది**

**వైఎస్అర్ కడప జిల్లా,వేముల మండలం,నారెపల్లి గ్రామానికి చెందిన బి.శివానంద రెడ్డి చెందిన 0631327 నెంబర్ గల పది మార్కుల లిస్టు పోయినది. Date of issue 04-05-2006 దొరికినచో క్రింది అడ్రస్ కు తెలపగలరు.**

**అడ్రస్ : బి.శివానంద రెడ్డి S/O వెంకట శివా రెడ్డి, నారేపల్లి గ్రామం, వేముల మండలం వైయస్సార్ కడప జిల్లా, 516421 ఆంధ్ర ప్రదేశ్, 9666063694**

# నిశ్చితార్థ వేడుకల్లో వైఎస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సాయిబాబా ఆలయంలో ఆదివారం జరిగిన నిశ్చితార్థ వేడుకల్లో పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాదులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సాయిబాబా ఆలయంలో జరిగిన సాయి శరణ్య వంశీకృష్ణ లకు నిశ్చితార్థ శుభాకాంక్షలు తెలియజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

## మండలాధికారులందరూ హాజరు కావాలి - ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** నేడు మండల సర్వసభ్య సమావేశం ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ సభా భవనం నందు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ,ప్రాథమిక విద్య,వైద్య, గృహ నిర్మాణము,పశు వైద్యము,నాడు నేడు పనులపై, నేషనల్ హైవే,గ్రామీణ త్రాగునీరు,ఉపాధి హామీ,స్త్రీ శిశు సంక్షేమ,స్వయం సహాయక సంఘాల,విద్యుత్,కేసికేనాల్, సాంఘిక సంక్షేమ,ఉద్యానవన శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని ఆయన తెలియజేశారు. ఈ సర్వసభ్య సమావేశానికి మండల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలాగే మండల ప్రజా ప్రతినిధులు,జడ్పిటిసి ఎంపిటిసి సభ్యులు సర్పంచులు,అందరూ తప్పక హాజరై ప్రజా సమస్యల పట్ల సమావేశంలో చర్చించవలసినదిగా ఆయన కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** 1985 -86 వ సంవత్సరం (దాదాపు 40 సంవత్సరాల క్రితం) పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు ఆదివారం కళాశాల ఆవరణంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు శ్యామసుందర్, సుకవనం, అబ్బిరెడ్డి, గంగిరెడ్డి లను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి పూలమాల శాలువా మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. మొదటగా విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీగా వెళ్లి పట్టణంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాల సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం సమావేశంలో ఉపాధ్యాయులు ప్రసంగించారు. దాదాపు 40 సంవత్సరాలలో వివిధ ప్రాంతాల్లో అనేక రంగాల్లో వృత్తిరీత్యా స్థిరపడి ఆదివారం ఒకరినొకరు చూసుకుని ఎంతో ఆనందంగా ఉత్సాహంగా కనిపించారు. విద్యార్థినీ విద్యార్థుల ప్రసంగాలు, అలనాటి స్మృతులను నెమరు వేసుకుంటూ అహ్లాదకరంగా ఉత్సాహభరితంగా కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చెన్నయ్య, చెన్నారెడ్డి, నాగేంద్రరెడ్డి, సంగా శ్రీను, గురవయ్య, గౌస్ పీరా, కృష్ణమూర్తి, నాగరాజు, ఎంసీ రమణ, అనసూయ దేవి మొదలగు మిత్రులు ఎంతో సంతోషంతో నిర్వహించారు. మధ్యాహ్నం మిత్రులందరికీ కలసి భోజనం చేస్తూ ఎంతో ఆనందంగా గడిపారు. సాయంత్రం వరకు సాగిన కార్యక్రమంలో ఆటలు పాటలు అలరించాయి.

# అత్యాధునిక వైద్య సౌకర్యాలతో రామాస్ శ్రీకర హాస్పిటల్

## హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సి. రామాంజుల రెడ్డి - అందుబాటులో డా.ఎన్టీఆర్ వైద్య సేవ, ఈహెచ్‌ఎస్ పథకాలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని కోటిరెడ్డి ఉమెన్స్ కాలేజీ ఎదురుగా నాగరాజు పేటలో ఉన్న రామాస్ శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సదుపాయాలు ఉన్నాయి. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉమ్మడి కడప జిల్లా ప్రజలకు అందించేందుకు ఆసుపత్రి చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్,ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ సి.రామాంజుల రెడ్డి ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశారు. రామాస్ శ్రీకర మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో లభిస్తున్న వైద్య సేవలను ఆదివారం ఆయన సూర్య ప్రతినిధికి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామాంజుల రెడ్డి మాట్లాడుతూ ఊపిరితిత్తుల వైద్య విభాగానికి సంబంధించి తాను వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. దగ్గు, ఆయాసం,ఊపిరితిత్తులలో నీరు, గాలి హ,నెమ్ము చేరుట తదితరాలకు తమ ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆస్తమా,టీబీ కేసులు, అలర్జీ,జలుబు,దగ్గు,గళ్ళలో రక్తం పడుట కు చూడడం జరుగుతుందన్నారు. బ్రాంకొస్కోపీ ద్వారా ఊపిరితిత్తులలో



గడ్డలు తొలగిస్తామన్నారు. థోరకోస్కోపి ద్వారా ఊపిరితిత్తుల నీరు పరీక్షిస్తామన్నారు. ఎముకలు,కీళ్లు నరాల విభాగానికి సంబంధించి మోకాళ్ళ మార్పిడి,ఎముకలు, కీళ్లు,వెన్నెముక శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ పి.విశ్వేశ్వర్ రెడ్డి అందుబాటులో ఉన్నారని చెప్పారు. మోకాళ్ళ,కీళ్లు, తుంటిమార్పిడి శస్త్రచికిత్సలు అత్యాధునిక వసతి సౌకర్యాలు కలిగిన ఆపరేషన్ థియేటర్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. అన్ని రకాల దీర్ఘకాలిక నొప్పులకు చికిత్స చేయబడుతుందన్నారు. ఇంజక్షన్ థెరపీ ద్వారా కీళ్ల నొప్పులు తగ్గించడం జరుగుతుందన్నారు. జనరల్ సర్జరీ,సర్జికల్ గ్యాస్ట్రో విభాగానికి సంబంధించి ప్రముఖ జనరల్ సర్జరీ,సర్జికల్ గ్యాస్ట్రో నిపుణులు డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వేరికోస్ వెయిన్స్,అపెండిక్స్,హెర్నియా, సాధారణ సర్జరీలన్ని చేయబడతాయన్నారు. దంత వైద్య విభాగానికి సంబంధించి ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ జి.ఎన్. దీప్తి ప్రియాంక అందుబాటులో ఉంటారని తెలిపారు. చిన్నపిల్లలకు ఇంప్లాంట్ పద్ధతి ద్వారా ఫిక్స్ పళ్ళు,ఎత్తు, వంకర పళ్ళు సరి చేయడం జరుగుతుందన్నారు. అలాగే రూట్ కెనాల్,లేజర్ ట్రీట్మెంట్, సిమెంట్ ఫిల్లింగ్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. 24 గంటలు ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. యాక్సిడెంట్ కేసులు అన్ని తీసుకోబడతాయన్నారు. పాము,తేలు కాటు,పాయిజన్ కేసులు చూడబడతాయన్నారు. ఐసియు,ఐసీసీయూ, అత్యాధునిక పరికరాలతో ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయన్నారు. జనరల్ మెడిసిన్ విభాగానికి సంబంధించి అన్ని రకాల జ్వరాలు,డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్,వైరల్ ఫీవర్ కు మెరుగైన చికిత్స అందుబాటులో ఉందన్నారు. అన్ని ప్రైవేట్ కంపెనీల హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఉమ్మడి కడప జిల్లా ప్రజలందరూ ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు రామాస్ శ్రీకర హాస్పిటల్ సెల్..9581501213 అనే నెంబర్ను సంప్రదించాలని ఆయన కోరారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో రాష్ట్రస్థాయిలో కడప జిల్లాకు 3వ స్థానం

న్యాయవిభాగము: జాతీయ లోక్ అదాలత్ నందు 39120 కేసులు పరిష్కారం, 32,43,49,599/- (32 కోట్ల 43 లక్షల 49 వేల 599 రూపాయలు) మొత్తము కక్షిదారులకు చెల్లించడం జరిగినది. గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 13-12-2025 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడినది. జిల్లా వ్యాప్తంగా 28 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది.

జాతీయ లోక్ అదాలత్ లో జిల్లావ్యాప్తంగా 38498 క్రిమినల్ కేసులు, 274 సివిల్ కేసులు మరియు 348 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారము కాబడినవి, 32,43,49,599/- (32 కోట్ల 43 లక్షల 49 వేల 599 రూపాయలు) మొత్తము కక్షిదారులకు చెల్లించబడినది.

కడప నందు 4097 కేసులు, పొద్దుటూరు నందు 2314 కేసులు, రాజంపేట నందు 2187 కేసులు, రాయచోటి నందు 4372 కేసులు, బద్వేల్ నందు 6476 కేసులు, మైదుకూరు నందు 2081 కేసులు, జమ్మలమడుగు నందు 5337 కేసులు, సిద్ధవటం నందు 1681 కేసులు, రైల్వేకోడూరు నందు 1813 కేసులు, పులివెందుల నందు 2113 కేసులు, నందలూరు నందు 1032 కేసులు, లక్కిరెడ్డిపల్లి నందు 3120 కేసులు, కమలాపురం నందు 2497 కేసులు జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడినవి.



జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి తోడ్పడిన న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ ప్రతినిధులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ వారికి, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు, పత్రిక విలేకరులకు, ఆల్ ఇండియా రేడియో కడప వారికి, రవాణాశాఖ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కు లకు, అగ్రికల్చరల్ అధికారులకు మరియు మిగతా శాఖల అధికారులు అందరికీ గౌరవ డాక్టర్ సి యామిని, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు మరియు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరోగ్యమే..... మహాభాగ్యం

## నెహ్రూ పార్కును పరిశీలించిన మేయర్ పాక సురేష్

**కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** కడప నగర వాసులకు ఉపశమనాన్ని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే నెహ్రూ పార్క్‌ను ఆదివారం ఉదయం కడప కార్పొరేషన్ మేయర్ పాక సురేష్ కుమార్ సందర్శించారు. మార్నింగ్ విజిట్‌లో భాగంగా పార్క్ పరిసరాలను, వాకింగ్ ట్రాక్, పచ్చదనం, మౌలిక సదుపాయాల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. అక్కడికి వాకింగ్,యోగా చేసేందుకు వచ్చిన ప్రజలు ఆయనను కలిసి పార్క్‌లో మరింత మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అనంతరం మేయర్ పాక సురేష్ మాట్లాడుతూ నెహ్రూ పార్క్ నగరానికి గర్వకారణంగా తీర్చిదిద్దాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. అనంతరం సంబంధిత మునిసిపల్ అధికారులను అక్కడికక్కడే పిలిపించిన పార్క్ అభివృద్ధికి మంజూరైన రూ.75 లక్షల నిధులతో వెంటనే టెండర్ ప్రక్రియ చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. టెండర్ ప్రక్రియకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా అవసరమైన చిన్నచిన్న అభివృద్ధి పనులు, పార్క్ పరిశుభ్రత, లైటింగ్, అలాగే త్రాగునీటి సదుపాయంను రెండు రోజుల్లో పూర్తి



చేయాలని అధికారులను ఆదేశించారు. పార్క్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు దాతలు ముందుకు వచ్చి బెంచీల ఏర్పాటు, సాంస్కృతిక విలువలు ప్రతిబింబించే విధంగా ఘంటసాల గారి విగ్రహం ఏర్పాటు అంశాలపై పరిశీలించాలని మేయర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి , డి ఈ దిల్షాద్ , ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
సోమవారం 15 డిసెంబర్ 2025

## ప్రైవేటీకరణ వైపు అడుగులు శోచనీయం

**- ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి**



వేంపల్లె మేజర్‌న్యూస్: ప్రైవేటీకరణ వైపు విశాఖ ఉక్కు అడుగులు పడడం శోచనీయం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంలో 32 విభాగాలను ప్రైవేట్ పరం చేయాలన్న నిర్ణయం, వీటిలో ప్రధానమైన ఉత్పత్తి విభాగానికి టెండర్ కీ పిలవడంపై మండిపడ్డారు. ప్రైవేట్ పరం లేదంటూనే వడివడిగా అడుగులు పడుతున్నాయని, ఇంత జరుగుతున్నా చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. అలాగే రాష్ట్రం అప్పుల కుప్పగా తయారైందని, గడిచిన 18 నెలల్లో రూ.2,66,175 కోట్లు అప్పు చేసి రికార్డు సాధించిందని ఎద్దేవా చేశారు. ఈ విషయంపై కూటమి ప్రభుత్వానికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని తెలిపారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజన పథకంలో తరచూ అపశ్రుతులు కలుగుతున్నాయని, జిల్లాలోని తొండూరు మండలం యాదవవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనం వికటించి 9 మంది విద్యార్థులు కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలతో బాధపడ్డారని తులసిరెడ్డి అన్నారు. ఇలాంటి పునరావృత్తం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సూచించారు.

## పుష్పగిరిలో అద్భుత కుడ్య శిల్పం

**మంత్రముగ్ధులను చేస్తున్న దశావతారాలు**

**రాతిపై సూక్ష్మ కళా నైపుణ్యం - బొమ్మిశెట్టి రమేష్ ప్రశంసలు..**



వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దక్షిణ కాశీగా, పంచనదీ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పుష్పగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గోడపై నిలుచున్న వామన, నరసింహ, వరాహ స్వాముల కుడ్య శిల్పం అత్యంత విచిత్రంగా, అద్భుతంగా ఉందని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు, ఆదివారం ఈ శిల్పాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విష్ణుమూర్తి ధర్మ పరిరక్షణ కోసం అవతరించిన పది దశావతారాల్లో మూడు అవతారాలను ఇంత సూక్ష్మమైన ప్రదేశంలో రాతిపై చెక్కడం అసాధారణమైన కళా నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు, ఆనాటి శిల్పుల ప్రతిభను ఇది నిజంగా విస్మయానికి గురి చేస్తోందని కొనియాడారు, ఈ కుడ్య శిల్పంలో ఎడమ వైపు బలి చక్రవర్తిని అణచివేయడానికి బ్రాహ్మణ బాలుడిగా వచ్చిన వామన అవతారం (ఐదవ అవతారం) చెక్కబడి ఉందన్నారు, కుడి చేతిలో పొడువాటి కర్ర, ఎడమ చేతిలో గొడుగు పట్టుకొని, తలపై ఉంచినట్లు, కుడి కాలు కొద్దిగా వంచిన భంగిమలో వామనుడిని చిత్రీకరించిన తీరు అద్భుతమని వివరించారు, మధ్య భాగంలో హిరణ్యకశిపుడిని సంహరించేందుకు అవతరించిన నరసింహ అవతారం (నాలుగవ అవతారం) ఉందన్నారు. సింహ ముఖం, మానవ శరీరం కలిసిన ఈ రూపాన్ని కుడి చేతితో అభయమిస్తూ, ఎడమ చేతిలో గదను పట్టుకొని నిటారుగా, హుందాగా నిల్చున్నట్లు చెక్కిన విధానం శిల్పకళా వైభవానికి నిదర్శనమని చెప్పారు, కుడి వైపు హిరణ్యాక్షుడి నుండి భూమిని రక్షించేందుకు అవతరించిన వరాహ స్వామి అవతారం (మూడవ అవతారం) చెక్కబడి ఉందన్నారు. స్వామి కుడి చేతితో అభయమిస్తూ, ఎడమ చేతిలో గదను పట్టుకొని, ముఖాన్ని చాలా చిన్నదిగా చిత్రీకరించడం, నోటి నుంచి రెండు పొడవాటి దంష్ట్రలను చెక్కడం ఎంతో క్లిష్టమైన పని అని వెల్లడించారు, ఈ కుడ్య శిల్పం పుష్పగిరి ఆలయ శిల్పకళా వైభవానికి నిలువెత్తు నిదర్శనమని, ప్రతి ఒక్కరూ దర్శించి ఆనాటి శిల్పుల ప్రతిభను గుర్తించాల్సిన అవసరం ఉందని బొమ్మిశెట్టి రమేష్ అన్నారు..

## ప్రతి ఒక్కరూ మన వంతు కర్తవ్యంగా మొక్కలు నాటాలి

**గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ 2కె రన్ లో కమిషనర్ రవిచంద్రారెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరం మన వంతు కర్తవ్యం గా మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ లో భాగంగా ఫిట్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ ద్వారా శ్రీ రామచంద్ర మిషన్ రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి మరియు మిడ్ టౌన్ రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిర్వహించిన గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ రన్ ను ప్రొద్దుటూరు డిఎస్పి పూతి భావన, మునిసిపల్ కమిషనర్ చింత రవిచంద్ర రెడ్డిలు జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి భావన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫారెస్ట్ బై హార్ట్ ఫుల్ నెస్ కార్యక్రమం ద్వారా మొక్కల పెంపకం ప్లాస్టిక్ నిషేధం ద్వారా పర్యావరణ పరిరక్షణ కొరకు సమాజానికి ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాలని సమున్నత ఆశయం ఆదర్శనీయమని ఈ కార్యక్రమాన్ని చేపట్టిన రామచంద్ర మిషన్ రోటరీ సంస్థలు పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు సహకరించిన అందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. కమిషనర్ రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు తరాల మనుగడకు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని ప్రతి ఒక్కరం మన వంతు కర్తవ్యం గా మొక్కల పెంపకం చేపట్టడమే కాకుండా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుటకు ప్రజలలో అవగాహనను పెంచే దిశగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడడం మనందరి ధర్మమని ధర్మ మార్గంలో భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని మనిషి మనిషిగా జీవించడం అలవాటు చేసుకోవాలని ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం నేటి సమాజంలో అత్యవసరమని తెలియజేశారు. శ్రీ రామచంద్ర మిషన్ జోనల్ కోఆర్డినేటర్ ఎన్ బాబు రామచంద్ర మాట్లాడుతూ ధ్యానం ద్వారా మనిషి మానసిక వికాసం పొందుతాడని తద్వారా ఉత్తమ లక్షణాలు ఉన్నతమైన భావాలతో సమాజ హితుడుగా మారతాడని పర్యావరణ పరిరక్షణ కొరకు అందరము కలిసికట్టుగా కృషి చేద్దామని తెలిపారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి నశాముక్త వికసిత భారత్ ప్రతిజ్ఞ చేయించారు పురపాలక సంఘం కార్యాలయం నుండి ప్రారంభమైన గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ రన్ శివాలయం వరకు చేరుకుని పుట్టపర్తి సర్కిల్లో మానవహారం ఏర్పడి పర్యావరణ పరిరక్షణ నినాదాలు చేయించారు. కృష్ణాలయం ఆవరణంలో అల్పాహారం అనంతరం 250 జామ, నేరేడు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. సిబిఐటి, వైయస్సార్ ఇంజనీరింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజ్, శ్రీవిద్య, లేపాక్షి, ఎస్ఆర్ఐటి, వెటర్నరీ, వాగ్దేవి, రాజంపేట అన్నమాచార్య, రాయలసీమ వ్యాయామ కళాశాల ల నుండి 600 పైగా విద్యార్థినీ విద్యార్థులు గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ రన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోనేటి సుధాకర్ రెడ్డి ఎస్ రవిశంకర్ సత్య ప్రవీణ్ చొప్ప రాజశేఖర్ ఎంఎల్ లక్ష్మీకాంతమ్మ ఎం ఝాన్సీ రాణి రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ల సభ్యులు శ్రీ రామచంద్ర మిషన్ వాలంటీర్స్ పుర ప్రముఖులు ప్రొద్దుటూరు వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు రాయలసీమ వ్యాయామ కళాశాల ప్రొఫెసర్స్ పంచాయతీరాజ్ శాఖ ఆరోగ్యశాఖ పురపాలక శాఖ పోలీస్ శాఖ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో ఉర్దూ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి

**రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ షిబ్లికి ఎంపిజే వినతి**

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలో ఉర్దూ లైబ్రరీ మరియు కంప్యూటర్ సెంటర్ ఉర్దూ డిగ్రీ కాలేజ్, ఉర్దూ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ప్రతినిధులు కోరారు. ఆదివారం వారు ఈ విషయమై మైదుకూరు రోడ్ కొవ్వూరు గ్రాండ్ కు విచ్చేసిన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారుక్ షిబ్లికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ పట్టణంలో దాదాపు 70 వేల మంది ముస్లిం జనాభా ఉన్నారని ఇక్కడ ఉర్దూ జూనియర్ కాలేజ్, 3 ఉర్దూ హైస్కూల్, 15 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఉన్నాయని వీరు ఉర్దూ డిగ్రీ కళాశాల లేనందున విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారని వివరించారు. ఉర్దూ భాష అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రెండో అధికార భాషగా ఉర్దూ గుర్తించిందని, కావున ప్రొద్దుటూరు పట్టణంలో సత్వరం పై విషయాలను ప్రభుత్వ వెంటనే గుర్తించి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, పట్టణ కార్యదర్శి రఫీ, విశ్రాంత ఉపాధ్యాయులు గౌస్ లాజం, వార్డు మెంబర్ సాబీర్, శాంతినికేతన్ హైస్కూల్ అధినేత షఫీ అహ్మద్, సభ్యులు ఎస్పీ ముక్తియార్, మెహమూద్, పరాన్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



కడప రిమ్స్ మేజర్‌న్యూస్ : ఆహ్లాదకరమైన వాతావరణంలో, చల్లని గాలి వేళలో పాలకొండల సమీపంలో ఉన్న మన కడప శిల్పారామంలో సాంస్కృతిక కళావేదికపై నిర్వహించిన కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన ఆర్.కె. డాన్స్ విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు, పల్లె జానపద నృత్యాలు, సినీ నృత్యాలతో అలరించారు. ముఖ్యంగా "రామ్మా చిలకమ్మా రామ్మా చిలకమ్మా", "రాను బొంబాయికి రాను", "గొబ్బియాలో గొబ్బియాలో" వంటి పాటలపై చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లను అందుకున్నాయి. ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణప్రసాద్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది.

## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు పూర్తి

**నేడు భారీ ర్యాలీతో కోటిసంతకాల పత్రాలు తాడేపల్లికి తరలింపు - మాజీ ఎమ్మెల్యే రఘురాంరెడ్డి**



మైదుకూరు మేజర్‌న్యూస్ : మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటిసంతకాల సేకరణ ఉద్యమం విజయవంతంగా పూర్తయిందని, ఈ సంతకాల పత్రాలను నేడు భారీ ర్యాలీ ద్వారా కడప నుండి పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లికి పంపించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి తెలిపారు, ఆదివారం మైదుకూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి భరోసా కల్పించే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే ప్రయత్నాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు, ఈ అంశంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతోనే పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ఉద్యమాన్ని చేపట్టామని తెలిపారు, ఈ ఉద్యమంలో భాగంగా సేకరించిన కోటి సంతకాల పత్రాలను నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కడపలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీతో తాడేపల్లికి తరలిస్తామని చెప్పారు, ఈ ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని వెల్లడించారు, మైదుకూరు నియోజకవర్గం నుండి కూడా నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొననున్నారని తెలిపారు, అందుకోసం నేడు సోమవారం ఉదయం 8 గంటలకు మైదుకూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కడపకు బయల్దేరాలని పార్టీ నిర్ణయించిందని వివరించారు, మెడికల్ విద్యను, ప్రజారోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతో చేపట్టిన ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శెట్టిపల్లి రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు, మైదుకూరు నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు..

# గ్రామ కమిటీలే పార్టీకీ పట్టుకొమ్మలు



**లింగాల మేజర్‌న్యూస్:-** లింగాల మండలంలోని దొండ్ల వాగు మరియు కామసముద్రం గ్రామాలలో గ్రామ కమిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివారం లింగాల మండల కన్వీనర్ బాబు రెడ్డి మాట్లాడుతూ గ్రామ కమిటీలే పార్టీకీ పట్టుకొమ్మలని ఆయన అన్నారు. ఈ కమిటీల ద్వారా నియామకమైన పదవుల పట్ల అంకిత భావం కలిగి బాధ్యతగా పని చేయాలన్నారు. దీంతో పాటు ప్రజల్లోకి పార్టీ క్రియాశీలక విధి విధానాలు తదితర అంశాలపై పటిష్టంగా అమలు చేయాలని ఆయన కోరారు. రైతు విభాగం నాయకులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని మండల నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేస్తేనే మునుముందు మన పార్టీ గెలుపొందేల కృషి చేయాలని ఆయన అన్నారు. బూత్ కన్వీనర్ నాగేంద్రనాథ రెడ్డి, మండల నాయకులు అజ్జువర్ శ్రీనివాసులు రెడ్డి, రామానుజుల రెడ్డి , విద్యానంద రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దొండ్ల వాగు సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, రాజీవ్ రెడ్డి,కామసముద్రం మాజీ సర్పంచ్ మునీంద్ర, మరియు కార్యకర్తలు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్తల్లో అసమ్మతి సెగ

### గ్రామ కమిటీల్లో సమన్యాయం జరగలేదంటూ జిల్లా అధ్యక్షునికి ఫిర్యాదు

### 16వ డివిజన్ ఇన్‌చార్జిని మార్చాలన్న డిమాండ్



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. పార్టీ జిల్లా అధ్యక్షులు, కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సారథ్యంలో ఎలాంటి అసమ్మతి లేకుండా పార్టీ ఒకే తాటిపై ముందుకు సాగుతోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో బలోపేతం కావడంపై దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో కడప నగరపాలక పరిధిలోని 16వ డివిజన్‌లో గత వారం రోజులుగా వైసీపీ కార్యకర్తల్లో అసంతృప్తి సెగలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న గ్రామ కమిటీ నియామకాలలో పార్టీకి నిబద్ధంగా పనిచేసిన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందంటూ, ప్రస్తుత డివిజన్ ఇన్‌చార్జిపై పలువురు నాయకులు, కార్యకర్తలు తిరుగుబాటు స్వరం వినిపిస్తున్నారు. డివిజన్ ఇన్‌చార్జిని మార్చాలని డిమాండ్ చేస్తూ ఇటీవల కొంతమంది స్థానిక నాయకులు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డిని కలిసి తమ ఆవేదనను వివరించారు. రెండు రోజుల క్రితం మామిళ్లపల్లెకు చెందిన లక్కిరెడ్డి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో 16వ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను జిల్లా అధ్యక్షుని దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ మరింత బలపడాలంటే, రానున్న స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించాలంటే బలమైన, పార్టీకి కష్టపడిన కార్యకర్తలను కమిటీల్లో నియమించాల్సిన అవసరం ఉందని జిల్లా అధ్యక్షునికి కార్యకర్తలు తెలిపారు. అయితే, ఇటీవల 16వ డివిజన్‌లో వైసీపీ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయినట్టు తెలుస్తోంది. ప్రస్తుత డివిజన్ ఇన్‌చార్జిని మార్చకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము సహకరించబోమని ఒక వర్గం నాయకులు జిల్లా అధ్యక్షునికి తేల్చి చెప్పినట్టు సమాచారం. గత 20 సంవత్సరాలుగా ఒకే కుటుంబం ఇన్‌చార్జి పదవిలో కొనసాగడంపై కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు వర్గాల నుంచి వచ్చిన ఫిర్యాదులతో 16వ డివిజన్ వ్యవహారం జిల్లా అధ్యక్షునికి తలనొప్పిగా మారినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 16వ డివిజన్‌పై వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తిగా మారింది.

## 16న హిందూ సమ్మేళనం

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** ఈనెల 16న మంగళవారం మధ్యాహ్నం3 గంటలకు అర్కటవేముల గ్రామంలోని శివాలయం ప్రాంగణంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాజుపాళెం ఉప మండలం నిర్వాకులుకె. చంద్ర ఓబుళ్ రెడ్డి తెలిపారు ఈ హిందూ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి సహదేవరెడ్డి ముఖ్య వక్తగా బ్రహ్మంగారిమఠం అచలానంద ఆశ్రమం తోట్లపల్లి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విరజానంద స్వామి పాల్గొంటారన్నారు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రీయ స్వయంసేవక్ ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు సమాజంలో సామాజిక సామరస్యతను నిర్మాణం చేయడం ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని నింపడం హిందూ సమాజాన్ని జాగృతి చేయడం కోసం ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని హిందూ ఐక్యతను సాధిద్దామని తెలిపారు

# ఘనంగా హిందూ సమ్మేళనం

**చాపాడు, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా చాపాడు మండలంలోని అల్లాడుపల్లి దేవలాలు వద్ద ఘనంగా హిందూ సమ్మేళనం. చాపాడు మండలం అల్లాడుపల్లె దేవాలయాలు వద్ద హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ హిందూ సమ్మేళనంలో అల్లాడుపల్లి సంఘ మండలం 6 పంచాయతీల నుంచి సుమారు 600 మంది హిందూ బంధువులు హాజరై ఈ యొక్క హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయడం జరిగింది హిందూ బంధువులంతా గ్రామ గ్రామాల నుంచి కోలాట బృందాలతో భజన బృందాలతో విచ్చేసి వచ్చిన హిందూ బంధువులను వారి నృత్య ప్రదర్శనతో అలరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూజ్య శివ దర్శనానంద సరస్వతి మాతాజీ, శివ దర్శనానంద స్పిచ్వల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు మార్గదర్శనం చేశారు వారు మాట్లాడుతూ భారతదేశం వైపు ఈ రోజు ప్రపంచ దేశాలన్నీ చూస్తున్నాయంటే మనమందరము గర్వించదగినటువంటి విషయము. ఎందుకంటే ఈ భారత మాత వడిలో మనం జన్మించడం మన పూర్వజన్మ సుకృతంగా మనం భావించాలి భారతదేశమే ప్రపంచ దేశాలకు మార్గదర్శమౌతున్నటువంటి రోజులు ఇవి కారణం ఈ ధర్మం కారణంగా భారతీయ ఆదర్శవంతుల అయినటువంటి శ్రీరామచంద్రుని ఆదర్శంగా తీసుకొని కుటుంబ వ్యవస్థ ఈరోజు భారతదేశంలో కొనసాగుతూ ఉంది ఇటువంటి కుటుంబ వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడ కొనసాగలేని పరిస్థితి ఏర్పడి ఉంది ఇటువంటి పరిస్థితుల్లో అనేక దేశాలు భారతీయుల జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు. ఇటువంటి ధర్మంలో మనం కొన సాగడం సంతోషంగా ఉంది ఇంతమంది హిందూ బంధువులు ఒకచోట చేరి ధర్మం గురించి మాట్లాడుకోవడం చాలా సంతోషించదగ విషయం దీనికి మూల కారణం స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు మనం ఈరోజు జరుపుకుంటున్నాం. ఈ హిందూ సమ్మేళన కార్యక్రమంలో నేను మార్గదర్శనం చేయడం నాకెంతో ఆనందాన్ని కలగజేస్తుంది అని తెలియజేశారు నేడు కుటుంబంలో తల్లిదండ్రుల పాత్ర



పిల్లల సామాజికమైనటువంటి ఆలోచనలు సమాజంలో వారి యొక్క పాత్ర మాతాజీ స్పష్టంగా తెలియజేశారు. అదేవిధంగా ముఖ్య వక్తగా విచ్చేసినటువంటి శ్రీ ప్రభాకర్ రాజుగారు ప్రాంత సహ కుటుంబం ప్రముఖుగారు మాట్లాడుతూ ఈరోజు సమాజంలో పంచ పరివర్తన అవసరమని ఈ పంచ పరివర్తన ద్వారా సమాజం కొత్త సమాజాన్ని మనం చూడాలని స్వయంసేవక్ సంఘ్ ఆశయమని ఈ పంచ పరివర్తన ద్వారా సమాజాన్ని ఎంత కూడా మార్చే శక్తి మీరే తీసుకుంటారని పంచ పరివర్తన అంతే సామాజిక సమరసత కుటుంబ ప్రబోధ పౌర విధులు స్వదేశీ వస్తు పర్యావరణము ఈ ఐదు విషయాలపై నేడు మనం అవలంబించవలసిన విధానాన్ని వారు స్పష్టంగా తెలియజేశారు ఈరోజు సామాజిక సమరుస్తలో కులాలవారీగా విడిపోకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని ఏ కులస్తులు తక్కువ లేదని అందరూ సమభావనతో కొనసాగాలని తెలియజేశారు అదే విధంగా కుటుంబ ప్రబోధనలో తల్లి తండ్రి పిల్లల పాత్రను స్పష్టంగా తెలియజేశారు ఈరోజు కుటుంబ వ్యవస్థ అంటూ ఉంది అంటే అది భారతదేశంలో మాత్రమే అని ఉద్ఘాటించారు అదేవిధంగా పౌరవీధులు పర్యావరణ పరిరక్షణ చేయాలని వృక్షాలను పెంచాలని సమాజాన్ని కాపాడాలని తెలియజేశారు స్వదేశీ వస్తువుల్ని వాడాలని విదేశీ వస్తువులను తెగించాలని స్వదేశీ వస్తువులతో మేకింగ్ ఇండియా గొప్ప వస్తువులను తయారు చేసి భారత దేశ అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప మండల కన్వీనర్ ఎం చంద్ర ఓబులరెడ్డి రెడ్డి గారు వివిధ గ్రామాల నుంచి వచ్చేసిన అనేకమంది హిందూ బంధువులు, స్వయం సేవకులు, కోలాట బృందాలు మరియు భజన బృందాలు పాల్గొన్నాయి.

# చేతి వృత్తుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా పెంచలయ్య



**కడప టౌన్, మేజర్‌న్యూస్:-** స్థానిక జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూకల పెంచలయ్యను కడప జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు నూకల పెంచలయ్య మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు తనపై నమ్మకంతో పార్టీ జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోవు రోజుల్లో చేతివృత్తుల ఐక్యత కోసం చేతి వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన తర్వాత చేతివృత్తులు కనుమరుగు అయిపోయిన నేపథ్యంలో ప్రభుత్వాలు చేతివృత్తుల మనుగడ కోసం ప్రత్యేక చట్టాలు చేయవలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి చేతివృత్తుదారుని సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చేతి వృత్తులలో ప్రావీణ్యం కలిగిన వారందరూ వెనుకబడిన తరగతులకు చెందిన వారేనని అయితే కులాల పేరుతో కుల సంఘాలు ఏర్పాటు అయిన తర్వాత వెనుకబడిన తరగతుల ఐక్యత కొరవడిందని తెలిపారు. కనుక వెనుకబడిన తరగతులలో ఉన్న వారు కులము ఏదైనా ఐక్యత కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా రాబోవు రోజుల్లో రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. అందరి సహకారంతో జాతీయ చేతులు ఐక్య వేదిక పార్టీని కడప జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తానని దానికి అనుగుణంగా ప్రణాళికను రూపొందించుకుంటానని తెలియజేశారు.

# తాతిరెడ్డి పల్లిలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



**లింగాల మేజర్‌న్యూస్:-** లింగాల మండలంలోని తాతిరెడ్డిపల్లె గ్రామంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. తాతిరెడ్డిపల్లి గ్రామంలో సంవత్సరం క్రితం ప్రతిష్టించబడిన శ్రీ కోదండ రామాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆ గ్రామంలో ఒక పండుగ వాతావరణంలా నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆచార్య వేద పండితులు పంచాంగం రామ్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 6:00 గంటల నుండి స్వామివారికి అభిషేకాలు అర్చనలు పూజలు నిర్వహిస్తున్నట్టు ఆయన అన్నారు. ఉదయం 8:00 గంటల నుండి మూర్తులకు పుణ్య నది జల సుగంధ ద్రవ్య సహిత మహా స్నానం శతకలాభిషేకం మరియు శాంతి హోమం అలాగే 10 :00గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం స్వాములవారికి ముత్యాలు,పగడాలు, తలంబ్రాలతో అత్యంత వైభవంగా కొనసాగించారు. అలాగే ఆ గ్రామంలోని 101 మంది దంపతులతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు రామ్ కుమార్ వర్మ స్వామి అన్నారు. 12:00 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సాయంత్రం 4:00 గంటల నుండి ఆ గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించి ప్రతి ఒక్కరూ కార్యకర్తలు ఇచ్చి ఆ స్వామి వారిని వేడుకొని తీర్థప్రసాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామంలోని పెద్దలు పిల్లలు మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి బలహీన పడుతోంది

### - వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి
### - పోలీసులను అడ్డం పెట్టుకుని అక్రమాలు




వేంపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ బలహీన పడుతోందని, బలహీన పడిన ఆ పార్టీని కొంతమంది తమ పదవులు, స్వార్థ ప్రయోజనాల కోసం విపరీతమైన టెన్షన్ కీ దారి తీస్తోందన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలిసులను అడ్డం పెట్టుకుని టిడిపి నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వేంపల్లె మండల పరిధిలోని అమ్మగారిపల్లి గ్రామంలోకి ఆ పార్టీ నాయకులు రావడంతో ఊరు మొత్తం ఖాళీ చేయడమే దీనికి నిదర్శనమన్నారు. ఇళ్లకు తాళాలు వేసి గ్రామస్తులు వైఎస్ఆర్సీపికీ మద్దతుగా నిలిచారన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజాస్వామ్య బద్దంగా జరగాలని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోరుకున్నారన్నారు. వైఎస్ఆర్సీపిని ఎదుర్కొనలేక టిడిపి నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, వైఎస్ఆర్సీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పసి పిల్లల ప్రాణాలతో చెలగాటమా? బీటెక్ రవి ఆగ్రహం



**తొండూరు మేజర్‌న్యూస్:** మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు ఆసుపత్రి పాలవ్వడం అత్యంత బాధాకరమని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి గారు అన్నారు. కడప జిల్లా తొండూరు మండలం, యాదవారిపల్లె పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై, పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఈరోజు బీటెక్ రవి గారు పరామర్శించారు. వైద్యులను అడిగి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, వారు పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి గారు మాట్లాడుతూ: "పిల్లలకి పెట్టే భోజనంలో నాణ్యత లోపించడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. పసి పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదు. పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దు, వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది," అని భరోసా ఇచ్చారు. అలాగే, స్కూల్స్ లో ఫుడ్ క్వాలిటీపై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# పోలేరమ్మకు మకర తోరణం వితరణ



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** కనుమ పోలేరమ్మ అమ్మవారికి ఓ భక్తుడు 14 కేజీల వస్తువులను వితరణ చేశారు ప్రకాశం జిల్లా లింగసముద్రం మండలం చిన్న పవని గ్రామానికి చెందిన వెల్దాం బ్రహ్మనాయుడు ధర్మపత్ని హిమబిందు ఆదివారం మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి దత్తాత్రేయ వేద పండితులు జనార్ధన ఆచార్యులు అమ్మవారికి అలంకరింపజేశారు.

# జయరామిరెడ్డికి తులసిరెడ్డి పరామర్శ

### - ఆరోగ్యక్షేమాలపై ఆరా



**వేంపల్లె మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డిని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి పరామర్శించారు. ఆదివారం జయరామిరెడ్డి నివాస గృహానికి చేరుకుని ఆరోగ్యక్షేమాలపై ఆరాతీసారు. జయరామిరెడ్డి అనారోగ్య సమస్యతో గత కొన్ని రోజులుగా హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వేంపల్లెకీ వచ్చారు. ఈ నేపథ్యంలో తులసిరెడ్డి కలిసి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, నాగరాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెగుళ్లతో తమలపాకు రైతు విల విల

### పెట్టుబడి ఖర్చులు కూడా రాకపోవడంతో తీవ్ర నష్టాలు

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** శుభ,అశుభ కార్యాల్లో అగ్రస్థానం తమలపాకులదే. తెలుగు సంప్రదాయంలో తమలపాకులకు ఒక ప్రత్యేక స్థానం.ప్రాచీన కాలం నుంచీ కుల మతాలకతీతంగా తమ లపాకు వినియోగం ఉంది.వివాహాల అనంతరం విందు భోజనాల చివరలో కచ్చితంగా నోరు పండాల్సిందే. తమలపాకు, వక్కసున్నం వేసుకుని నమలడం వల్ల తిన్న ఆహారం సక్రమంగా జీర్ణమవు తుందని పెద్దల మాట.స్వీట్ బీడాల్లో సుగంధ ద్రవ్యాలు రంగరించి ఆకు చుట్టి ఇవ్వడంతో దానికి ఒక కొత్త రూపు అవతరిస్తుంది. తిరుపతి,హైదరాబాదు,చెన్నై,బెంగుళూరు వంటి నగరాల్లో పాన్ సెంటర్లు దర్శనమిస్తూ ఉంటాయి.పాన్‌బీడా విలువ రూ.20 మొదలు రూ. 50 వరకు ఉంటుంది. తమలపాకు సాగుకు కడప జిల్లాలో చెన్నూరుకు మంచి పేరుంది.చెన్నూరుతో పాటు గ్రామాల్లో కొన్ని కుటుంబాలు పూర్తి స్థాయిలో తమలపాకు పంటనే ప్రధాన ఆదాయ వనరులుగా సాగు చేస్తారు.

**ఖర్చులు ఎక్కువ ఆదాయం తక్కువ**

బుట్టకు రెండు వేల తమలపాకులు ఉంటాయి. వాటిని కోయడానికి వంద రూపాయలు కూలీ అయితే బుట్ట, వరిగడ్డి,పురికోస,భోజనం కలిపి సుమారు రూ.200 అవుతున్నాయి.రెండేళ్లగా తమలపాకు సాగులో అధిక మొత్తంలో ఖర్చులే గాని ఆదాయం తక్కువగా వస్తోందని సాగు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిర్ణీత కొలతల మేర సాలు తోలి అవిశ విత్తనాలను ఒత్తుగా చల్లుకోవాలి.నాటిన 40 రోజుల నుంచి విత్తనపు తీగ వేసుకోవడానికి అనువుగా తయారవుతుంది.60 రోజుల నుంచి నూతన తోట నుంచి దిగు బడి మొదలవుతుంది. అంతవరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.సాగు ఖర్చులు కూడా పెరిగిపోవడంతో తమలపాకు దిగుబడి మొదలయ్యే వరకు ఎకరాకు లక్ష రూపాయలకు పైనే పెట్టుబడి పెట్టాల్సివస్తుందని రైతులు వివరించారు.ఒకసారి సాగు మొదలు పెడితే మూడేళ్ల వరకు దిగుబడి వచ్చేది.పంట కాలం ఎక్కువకాలం రావడంతో ఖర్చులు పోను రైతులకు ఆశాజనకంగా మిగులు బడి ఉండేది.ఏటా తిరిగి సాగు చేయడం ద్వారా పంట కాలం తగ్గిపోయింది.ప్రస్తుతం ఏడాదికి మించి ఉంటే రోగాలతో నిలువునా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన దిగుబడి వస్తే అమ్మకాల ధర పలకడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీటిని హైదరాబాదు,చెన్నై,బెంగళూరు మార్కెట్‌కు తరలిస్తే వారు నచ్చిన రేటు పట్టీ కట్టి పంపుతారు.పండుగ సీజన్లలో అమ్మకపు దారులు అధిక మొత్తంలో తమలపాకులు కావాలని కోరేవారు.డిమాండ్‌కు తగ్గట్టుగా రేట్లు కూడా ఉండేవి. అయితే సరకు బాగా ఉంటే పండగ సమయాల్లో గంప రూ.2000 నుంచి రూ.3000 అమ్మకాలు చేపడుతున్నారు. వెయ్యి ఆకుల సరకు మొత్తానికి రూ 1200



నుంచి రూ.1500 వరకు రేట్లు కడుతుండడంతో రైతులు ఇవ్వక తప్పడంలేదు. అధిక ఖర్చులు అవడంతో సాగును తగ్గించేస్తున్నారు.రేట్లు తగ్గడానికి కారణం అడిగితే గతంలో వారానికి మూడు రోజులు మాత్రమే హైదరాబాద్ మార్కెట్‌కు సరకు వెళ్లేదని, ప్రస్తుతం ప్రైవేటు బస్సుల ద్వారా రోజూ తమలపాకులు వెళుతుండడంతో మార్కెట్టు కట్టడి చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. రెండేళ్లుగా ఎకరాకు పైబడి సాగుచేసే రైతు 20 నుంచి 30 సెంట్లకే పరిమితం అవుతున్నారు.ఖర్చులు భరించలేక నచ్చిన పంట వదులుకోలేక కొంతే సాగు చేస్తున్నారు.

**తెగుళ్లతో రైతుల కళ్లలో కన్నీళ్లు**

వాణిజ్య పంటలలో కీలకమైన తమలపాకు ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో రైతుల జీవితాలు ఇక గాడిలో పడతాయని ఆశించిన వేళ, ప్రకృతి మరోసారి రైతులను పరీక్షిస్తోంది.తీవ్ర చలి ప్రభావంతో తెగుళ్లు విజృంభించడంతో రైతుల కళ్లలో కన్నీరు తప్పడం లేదు.



# పేద రెడ్డి కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి..!

### అఖిల భారత రెడ్డి సంఘంలో పలువురి నియామకాలు - రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి

**బద్వేలు మేజర్‌న్యూస్ :** పేద రెడ్డి కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలిఅని రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కోరారు. అనం తరం బద్వేలు నియోజకవర్గానికి చెందిన పలువురినిభారత రెడ్డి సంఘం లో వివిధ పదవులలో నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ భూపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డి తెలిపారు ఆదివారం ఉదయం బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్ లో గల హరిప్రియ అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మేకవారిపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి విజయ నరసింహారెడ్డిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బద్వేల్ పట్టణం సురేంద్ర నగర్ కు చెందిన తుమ్మలూరు సరస్వతి నీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా, అదేవిధంగా తెలుగు గంగ కాలనీకి చెందిన మాచుపల్లి వెంకటకృష్ణారెడ్డిని జిల్లా కార్యదర్శిగా, పట్టణంలోని ఆంజనేయ నగర్ కు చెందిన ఒంగోలు నరసింహారెడ్డిని (హరిప్రియ) బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులుగా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చవ్వ వెంకటరామిరెడ్డిని, ఉపాధ్యక్షులుగా లెక్కల వెంకట శివారెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా పాలెం వెంకట సుహాసిని నియమించి వీరికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామభూపాల్ రెడ్డి లు మాట్లాడుతూ అన్ని కులాల కంటే ఈరోజు రెడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా, దయనీయంగా ఉన్నదని పంటలు పండక



అప్పుల పాలవుతూ వారి పిల్లలను సరైన చదువులు చెప్పించుకోలేనటువంటి పరిస్థితుల్లో అల్లాడుతున్నారని అలాంటి పరిస్థితి నేడు ఏర్పడిందన్నారు వీరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి వీరిని ఆదుకోవాలని ఆయన అన్నారు అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల వెంకటసుబ్బారెడ్డ, జిల్లా అధ్యక్షులు మంచాలరాజశేఖరరెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారత రెడ్డి సంఘాన్ని అన్ని జిల్లాలలో కమిటీలు వేసి సంఘాన్ని బలోపేతం చేస్తామని మనకు కావలసిన అవసరాలను ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుని పోయి పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని ఆయన అన్నారు అనంతరం అఖిలభారత రెడ్డి సంఘంలో పదవులు చేపట్టిన వారు అందరూ సంయుక్తంగా మాట్లాడుతూ మాకు ఈ యొక్క సంఘంలో మాపై నమ్మకంతో మాకు ఇంత మంచి అవకాశాన్ని కల్పించినటువంటి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ భూపాల్ రెడ్డి కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగెండ్ల వెంకటసుబ్బారెడ్డికి, జిల్లా అధ్యక్షులు రాజశేఖరరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.